విలేకరులు కావలెను

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143

TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA

ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 216 | గురువారం15.10. 2026 | ఎడిటర్ఃజేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

రైల్వే ఉద్యోగులకు
దసరా ధమాకా..!
78 రోజుల బోనస్
ప్రకటించిన కేంద్రం



దసరా పండుగల వేళ రైల్వే ఉద్యోగులు ఆత్రుతగా ఎదురుచూసే శుభవార్త రానే వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 11.40 లక్షల మంది రైల్వే సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం భారీ తీపి కబురు అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్.. అర్హులైన రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనంతో సమానమైన బోనస్‌ను ఆమోదించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 2,009.61 కోట్లు విడుదల చేయనుంది. ఈ పండుగ బోనస్ ద్వారా మొత్తం 11,40,770 మంది నాన్-గెజిటెడ్ రైల్వే ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి గరిష్ఠంగా రూ. 17,951 బోనస్ రూపంలో అందనుంది. రైల్వే శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 'గ్రూప్ సీ' సిబ్బందికి ఈ బోనస్ లభిస్తుంది. ట్రాక్ మెయింటెనెర్లు, లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపరింటెండెంట్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ 'సీ' ఉద్యోగులు ఈ బోనస్ పొందనున్నారు. రైల్వే సిబ్బంది కనబరిచిన అద్భుత పనితీరుకు గుర్తింపుగా ఈ బోనస్‌ను ఆమోదించినట్లు కేంద్ర కేబినెట్ తెలిపింది. ఈ ప్రోత్సాహకం రాబోయే రోజుల్లో రైల్వే సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.



మనకు ఏ రాష్ట్రంతోనూ పోటీ లేదు..

చైనా, జపాన్‌తోనే పోటీ

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

సమాఖ్యల అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను ప్రారంభించిన ఆయన సమావేశంలో ప్రసంగించారు. సమైఖ్య అనే పదం చాలా బలమైనదని, ఈ అధునాతన యుగంలో అది అత్యంత అవసరమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, కొత్త తరానికి నూతన వాణిజ్య చట్టాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.



- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- తెలంగాణను మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం
- సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య

హైదరాబాద్ తెలంగాణ వాణి)

అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపించటంలో మన దేశ యువత ఎలోన్ మస్క్ తో పోటీ పడుతోందని, గ్లోబల్‌గా వస్తున్న మార్పులకు అనుగుణంగా అందరూ పని చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త తరానికి తమ ఆలోచనలు అందించే ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ తరం జనరేషన్‌కి లెగసీ, సక్సెస్ స్టోరీలను తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందేళ్ళ స్వతంత్ర ప్రయాణంలో ఇప్పుడు మనం ఎక్కడికి చేరుకున్నాం అనేది సమీక్ష చేసుకోవాలని, 2047 అనేది చాలా కీలకమైన సమయమని వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ లో కూడా ప్రధాని మోదీకి ఈ అంశంపై సూచన చేశామని, వారు కూడా రాష్ట్రాల సహకారం కోరుతున్నారని తెలిపారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత కేవలం అభివృద్ధి మీదనే తమ ఫోకస్ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక రంగాన్ని పెంచే పనిలో ఉన్నామని, ఓఆర్ఆర్ రావడం వల్ల చాలా ఏరియాలకు మంచి యాక్సెస్ వచ్చిందని చెప్పారు. యువ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని, - మిగతా 2 లో..



ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా
'హైలో' యాప్
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

, ఖైరతాబాద్ : ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అంతర్జాతీయ స్థాయి సంస్థలతో పోటీపడేలా స్థానిక స్టార్టప్ కంపెనీలు నూతన సాంకేతికతతో ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నగరంలోని సోమాజిగూడ మెర్క్యూర్ హోటల్‌లో తెలంగాణకు చెందిన ఎస్‌కే రైడో సంస్థ రూపొందించిన 'హైలో' రైడ్ హైలింగ్ యాప్‌ను సంస్థ నిర్వాహకులు శ్రీకాంత్, మహర్షిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానిక స్టార్టప్ సంస్థలకు ప్రభుత్వం, ప్రజల నుంచి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రూపొందించిన హైలో యాప్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బైక్, ఆటో, కార్ల ప్రయాణాలకు ఒకే యాప్ ద్వారా సేవలు అందించడం, సర్జ్ ప్రైసింగ్ లేకుండా పారదర్శక చార్జీలు అమలు చేయడం ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసం 24 గంటల అత్యవసర సహాయ సేవలు, రాపిడ్ ఎస్ఓఎస్, సైలెంట్ అలర్ట్ వంటి ప్రత్యేక సదుపాయాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణ వివరాలను ముందుగా ఎంపిక చేసుకున్న ముగ్గురు వ్యక్తులకు పంపించుకునే అవకాశం ఉందన్నారు. ప్రయాణ సమయంలో వాహనం అనుకోకుండా చెడిపోతే ప్రత్యామ్నాయ వాహనం ద్వారా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చే సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లు, ముందుగా నిర్ణయించిన పారదర్శక చార్జీలు, టిప్ ఇవ్వాల్సిన అవసరం లేకపోవడం ఈ యాప్ ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. డ్రైవర్లకు సులభమైన నమోదు ప్రక్రియ, సరళమైన ప్రణాళికలు, పారదర్శక ధరల విధానం, కిలోమీటరుకు మెరుగైన ఆదాయం కల్పించడమే లక్ష్యంగా యాప్‌ను రూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. ప్రతి ప్రయాణం అనంతరం డ్రైవర్లకు చెల్లింపులు చేసే విధానంతో పాటు బైక్, ఆటో సేవలపై ఎలాంటి కమీషన్ వసూలు చేయకుండా సేవలు అందించనున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి



మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు
నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ

- ఈ లెక్కలపై ఎలాంటి చర్చకైనా, సవాల్‌కైనా సిద్ధం
- రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..
- జిల్లా వనరుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు
- అచ్చంపేటను ప్రధాన జంక్షన్‌గా తీర్చిదిద్దుతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2

పంటలు ఎండొద్దు..
రేయింబవళ్లు విద్యుత్ సరఫరా చేయండి

- వచ్చే 20 రోజులు అత్యంత కీలకం..
- విద్యుత్ సరఫరాలో అంతరాయాలను సహించేది లేదు
- విద్యుత్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం..
- నిర్లక్ష్యం చేస్తే ఐపఎస్‌లను సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

2 లో



పేదల సామాజిక భద్రతకు
మరింత భరోసా..
దివ్యాంగుల సంక్షేమానికి పెరిగిన ఆసరా



- 53,428 కోట్లతో రానున్న ఐదేళ్లపాటు 'ప్రధానమంత్రి సామాజిక సహాయత యోజన'కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- 18 ఏళ్ల కనీస వయోపరిమితి తొలగింపు.. పుట్టినప్పటి నుంచే అర్హులైన దివ్యాంగులకు పెన్షన్
- దివ్యాంగుల కేంద్ర పెన్షన్ సహాయం 25% పెంపు
- పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు ఈ సంస్కరణలే నిదర్శనం
- జి.కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి

2

సింగరేణిని దోచుకుంటూ కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్

- గోదావరిఖని సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ధ్వజం
- పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అట్టహాసంగా బీఆర్ఎస్ 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభ
- జనసముద్రంగా మారిన కోల్‌బెల్ట్ ప్రాంతం.. పోటెత్తిన కార్మికులు, గులాబీ శ్రేణులు
- కమీషన్ల కక్కుర్తితో సింగరేణిని ఆర్థిక సంక్షోభం వైపు నెడుతున్నారని మండిపాటు
- కేసీఆర్ హయాంలో కార్మికులకు దక్కిన గౌరవాన్ని, నేడు జరుగుతున్న మోసాలను ఎలుగెత్తి చాటిన కేటీఆర్



పెద్దపల్లి, అక్టోబర్, 14(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)

తెలంగాణ జీవనాడి అయిన ప్రసిద్ధ సింగరేణి కాలరీస్ సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా దోచుకుంటోందని, కమీషన్ల కోసం సంస్థను పూర్తిగా కొల్లగొడుతూ కార్మికుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన భారీ 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ పేరు తలవగానే ఈ కోల్‌బెల్ట్ మొత్తం కదిలివస్తుందని, కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ సింగరేణి సంస్థను బలహీనపరిచేందుకు కుట్రలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలి, నిధుల మళ్లింపునకు పాల్పడుతూ సంస్థను నిలువునా ముంచేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ సాధనోద్యమంలో సింగరేణి కార్మికులు చూపిన చైతన్యాన్ని, వారు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సంస్థలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పక్కనపెట్టి, విదేశాల నుంచి అత్యధిక ధరకు బొగ్గు దిగుమతి చేసుకుంటూ కాంగ్రెస్ పెద్దలు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం తీసుకుంటున్న ఈ తుగ్లక్ నిర్ణయాల వల్ల సింగరేణి ఆర్థిక మూలాలు దెబ్బతింటున్నాయని, సంస్థను లాభాల నుంచి నష్టాల బాట పట్టించేలా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ కార్మికులకు అందాల్సిన బోనస్‌లు, ప్రయోజనాలను నిలిపివేశారని మండిపడ్డారు. ప్రభుత్వాల మారినప్పుడల్లా కార్మికుల హక్కులను హరించే చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు దక్కిన గౌరవం, ప్రతిఏటా ఇచ్చే లాభాల్లో వాటాలు, అద్భుతమైన సంక్షేమ పథకాలను నేడు కాంగ్రెస్ పాలకులు పూర్తిగా నీరుగారుస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కార్మికులకు ఇళ్ల స్థలాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, సింగరేణి అస్తిత్వాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. సింగరేణి కార్మికులకు ఏకైక రక్షకులుగా బీఆర్ఎస్ నిలుస్తుందని, కార్మికుల ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశికారి, వాళ్ల హరీష్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

గురువారం
15.10. 2026
telanganavanidaily
2

బాల్ బ్యాడ్మిన్‌లో జాతీయ స్థాయిలో గురుకుల విద్యార్థి ప్రతిభ



ధర్మారం, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)

మండలంలోని నంది మేడారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ (బైపిసి) మొదటి సంవత్సరం చదువుతున్న బండారి కళ్యాణి 72వ సీనియర్ జాతీయ బాల్ బ్యాట్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో మూడవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ జి విజయ తెలిపారు. సెప్టెంబర్ 24 నుండి 28 వరకు ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్, మహిళా డిగ్రీ కాలేజ్ శ్రీకాళహస్తిలో పోటీలు జరిగినట్లు పేర్కొన్నారు. గతంలో కళ్యాణి ఎనిమిది సార్లు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నట్లు వెల్లడించారు. జాతీయస్థాయిలో మూడో స్థానం సాధించిన కళ్యాణిని ప్రిన్సిపల్ విజయ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, నర్మదా అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



సిద్దిపేట, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కాటం సంజీవయ్య--తేజ దంపతుల పెద్ద కుమారుడు సాత్విక్, సమీనల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చేర్యాల--సిద్దిపేట ప్రధాన రహదారిపై వెలికట్ట గ్రామంలోని పవార్ కన్వెన్షన్ హాల్‌లో వివాహ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్, చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అంతిమ యాత్రలో బాణాసంచా పేలుడు.. చిన్నారులకు తీవ్ర గాయాలు!

70 శాతం వరకు కాలిన గాయాలు..

మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

టేకులపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)



అంతిమ యాత్రలో బాణాసంచా పేలుడు చిన్నారుల జీవితాల్లో విషాదాన్ని నింపింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం వెంకట్యతండాలో బుధవారం ఓ వ్యక్తి అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. వారిలో చిన్నారులు భూక్య రానా, అంగోత్ ధ్రువన్‌తో పాటు మరో 11 ఏళ్ల చిన్నారికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. సుమారు 70 శాతం వరకు కాలిన గాయాలైనట్లు సమాచారం. మెరుగైన వైద్యం కోసం గాయపడిన చిన్నారులను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అంత్యక్రియల సందర్భంగా నిర్వహించిన శవయాత్రకు ఏర్పాటు చేసిన డీజే వాహనం క్యాబిన్‌లో బాణాసంచా ఉంచినట్లు సమాచారం. అవసరమైనప్పుడు బయట ఉన్నవారికి టపాసులు అందిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో క్యాబిన్‌లో ఉన్న టపాసులు ఒక్కసారిగా పేలడంతో లోపల ఉన్న చిన్నారులు మంటల్లో చిక్కుకుని బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ ఘటనలో డ్రైవర్ నవీన్‌కు గాయాలు కాగా, రవికుమార్ స్వల్పంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారులకు తొలుత రిమ్స్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చిన్నారుల పరిస్థితి చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పటివరకు ఆనందంగా ఆడుకుంటూ కనిపించిన చిన్నారులు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న టేకులపల్లి ఎస్సై తిరుపతి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయపడిన చిన్నారులకు చికిత్స అందించే వరకు ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. బాణాసంచా వినియోగంలో నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.

కోరపల్లి దళిత కాలనీలో చెత్త కుప్పలు..

- **విషసర్పాలు, దోమలతో ప్రజల అవస్థలు!**
- **జనావాసాల మధ్య పిచ్చి చెట్లతో చిన్నపాటి అడవిని తలపిస్తున్న ఖాళీ స్థలం**
- **పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసుల ఆవేదన**

జమ్మికుంట, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మండలంలోని కోరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దళిత కాలనీలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా మారింది. జనావాసాల మధ్య సుమారు 10 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, దట్టమైన పొదలతో చిన్నపాటి అడవిని తలపిస్తోంది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇళ్లలోకి విషసర్పాలు.. దోమల బెడద

ఖాళీ స్థలంలో పిచ్చి చెట్లు, పొదలు పెరగడంతో విషసర్పాలు, ఇతర విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని



స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేరుకుపోయిన చెత్తాచెదారంతో దోమల బెడద కూడా పెరిగిందని, దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. జనావాసాల మధ్య ఖాళీ స్థలం ఇలా అపరిశుభ్రంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. స్థలంలోని పిచ్చి చెట్లు, దట్టమైన పొదలను తొలగించి, చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దోమల నివారణకు మందులు పిచికారీ చేయడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, విషసర్పాల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఈ సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వీడి శాశ్వత పరిష్కారం చూపాలని కోరపల్లి దళిత కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

"హరిత ఇంధనం వెలుగులో.. కార్మికుల నెత్తుటి నీడలు
" ఖవ్డా ఘోర రోడ్డు ప్రమాదం నేర్పుతున్న ఓ గుణపాఠం ??

పర్యావరణ పరిరక్షణ లో భాగం గా హరిత ఇంధన ఉత్పత్తి వైపు దేశం పరుగులు తీస్తోంది.

గుజరాత్ లోని కచ్ ఎడారిలో, పాకిస్తాన్ సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో, ప్రపంచంలోనే అతిపెద్దదిగా చెప్పుకుంటున్న ఖవ్డా రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ మన దేశ హరిత భవిష్యత్ వైపు వేస్తున్న అతి పెద్ద ముందడుగు.

వేలాది ఎకరాల్లో సోలార్ ప్యానెళ్లు, విండ్ మిల్లులు దేశానికి వెలుగులు విరజిమ్మడానికి సిద్ధపడుతున్నాయి. కానీ అదే వెలుగులేనే పార్క్ లోపల..

నిన్న తెల తెల్ల వారు జామున జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం,నిరుపేద వలస కూలీల జీవితాల లో కఠిక చీకట్లను నింపుతూ మన అభివృద్ధి నమూనాలోని లోతైన లోపాన్ని బయటపెట్టింది.

అక్టోబర్ 9, 2026 తెల్లవారుజామున 3 నుండి 4 గంటల మధ్య,రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ చెక్ పోస్ట్ దాటిన తర్వాత ఆ పార్కు అంతర్గత రోడ్డులో ఒక బొలెరో క్యాంపర్ పికప్ వ్యాన్, ఎదురుగా వస్తున్న భారీ ట్రక్కు పరస్పరం ఢీకొన్నాయి.

బొలెరో వాహనం లో దాదాపు 30 నుండి 32 మంది కార్మికులు ప్రాణం లేని వస్తువుల లాగా కుక్కి పంపబడ్డారు.

ఢీకొన్న వేగానికి పికప్ వాహనం నుజ్జునుజ్జయి ట్రక్కు కింద పడి నలిగిపోయింది. ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు, 22 మందికి పైగా తీవ్ర గాయాలపాలై మృత్యువుతో పోరాడుతున్నారు.

మృతుల్లో నలుగురు ఉత్తరప్రదేశ్ కు చెందినవారు,

ఒకరు బీహార్ కు చెందినవారని, మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉందని కచ్ జిల్లా కలెక్టర్ అనిల్ రాణావాసియా తెలిపారు.క్రేన్ తో రెండు వాహనాలను వేరు చేసి మృతదేహాలను బయటకు తీయాల్సి వచ్చిందంటే ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. గాయపడిన వారిని 136 కిలోమీటర్ల దూరంలోని భుజ్ లోని జి.కె. జనరల్ ఆసుపత్రికి తరలించారు.

ఘోర ప్రమాదాలు జరిగిన ప్రతి సారీ జరిగినట్లే దేశ

ప్రధాని ఆ ఘోర దుర్ఘటన పట్ల తన ప్రగాఢ సంతాపం తెలిపారు,మిగతా ప్రజా ప్రతినిధులు సైతం తమ గొంతు కలిపారు.పోలీసులు కేసు నమోదు చేశారు, ఆర్టీవో విచారణకు ఆదేశించారు.

ఐతే ఈ లాంఛనప్రాయ చర్యలతో ఘోర రోడ్డు ప్రమాదం ఫలితం గా ఏడు కుటుంబాల్లో చెలరేగిన చీకటి ఏ మేరకు తొలగిపోతుందనేది

మిలియన్ డాలర్ల

ప్రశ్నగా భావించకతప్పదు.

ఈ ప్రమాదం ఆకస్మాత్తు గా జరిగిన ప్రమాదం కాదు, హత్యతో సమానమైన కుట్ర పూరిత నిర్లక్ష్యం??

మొదటిది -

30 మంది కార్మికులను ఒక చిన్న పికప్ వ్యాన్ లో తరలించడం మనుషుల రవాణా లో నూటికి నూరు శాతం అమానవీయత గా పరగణించక తప్పదు.

ఈ చర్య సదరు సంస్థ యాజమాన్యాలు

ఏ రకమైన భద్రతా ప్రమాణాలకు కట్టుబడి చేసినారనే ప్రశ్న యక్షప్రశ్నగా భావించాల్సిందే నా ? భారత మోటార్ వాహనాల చట్టం ప్రకారం గూడ్స్ వాహనంలో కార్మికులను ఇంతమందిని తరలించడం నేరం కాదా?

కానీ దేశవ్యాప్తంగా నిర్మాణ రంగం లో, రెన్యూవబుల్ సహా వివిధ ప్రాజెక్టులలో ఇదే తంతు కొనసాగుతున్న వైనంఆందోళనకలిగిస్తోంది.కార్మికుల ప్రాణాల కంటే డీజిల్ ఖర్చు,ట్రిప్పుల సంఖ్య తగ్గించుకోవడం, తద్వార లాభాల ను దండుకోవడం

ఆయా సంస్థల యజమానులకు కాంట్రాక్టర్లకు ముఖ్యం.ఖవ్డా లాంటి మారుమూల ఎడారి ప్రాజెక్టులో కార్మికులకు సరైన బస్సులు, సురక్షిత రవాణా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రధాన కంపెనీదే.ఆ బాధ్యత ను వారు త్రికరణ శుద్ధిగా నిర్వర్తించి ఉంటే ఈ ఘోర దుర్ఘటన జరిగేదే కాదనే సత్యాన్నిజీర్ణించుకోక తప్పదు.

రెండవది -

ప్రాజెక్ట్ లోపల వారి అంతర్గత రహదారి భద్రతా వైఫల్యం.

ఇది జాతీయ రహదారి కాదు,

అందులోకి మోర్త్ తొంగి చూడ లేదు.

ప్రాజెక్ట్ సైట్ లోపలి రోడ్డు.అక్కడ వేగ నియంత్రణ, లైటింగ్, ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల ఫిట్ నెస్ పూర్తిగా ప్రాజెక్ట్ యాజమాన్యం చేతిలో ఉంటుంది. తెల్లవారు జామున 3 గంటలకు అలసిపోయిన కార్మికులను, నిద్రమత్తులో ఉన్న డ్రైవర్లతో తరలించడం, ఎదురెదురుగా భారీ వాహనాలను అదే ఇరుకు రోడ్డుపై నడపడం ప్రమాదాన్ని ఆహ్వానించడమే. భుజ్ కు 136 కిలోమీటర్ల దూరంలో ఉన్న సైట్ లో కనీసం ప్రథమ చికిత్స కేంద్రం,అంబులెన్స్, ట్రామా కేర్ ఏర్పాటు లేదా? గాయపడిన వారిని గంటల తరబడి ప్రయాణించి తరలించాల్సి రావడం వారి ప్రాణాలకే ముప్పుగా పరిణమించుతుందనే కనీస మానవీయ స్పృహ యాజమాన్యాల కు, ప్రభుత్వాలకు ఉంటే బాగుండేదనే రవాణా రంగ నిపుణుల అభిప్రాయం తో ఏకీభవించక తప్పదు.

మూడవది -

వలస కార్మికుల భద్రతపై కుట్ర పూరిత నిర్లక్ష్యం??

మృతుల్లో యూపీ, బీహార్ వలస కార్మికులు ఉండటం యాదృచ్ఛికం కాదు. దేశంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నది అత్యంత పేద,అసంఘటిత వలస కార్మికులే. వారికి కనీస వేతనం, ఇన్సూరెన్స్, హెల్మెట్, సేఫ్టీ శిక్షణ కూడా సరిగా అందడం లేదు. ఒకవైపు ప్రపంచానికి మనం క్లీన్ ఎనర్జీ లీడర్ గా చెప్పుకుంటున్నాం, మరోవైపు ఆ క్లీన్ ఎనర్జీని నిర్మిస్తున్న చేతులకు మాత్రం అత్యంత అపరిశుభ్రమైన, అసురక్షిత పని పరిస్థితులు కల్పిస్తున్నాం.

ఇది హరిత అభివృద్ధి కాదు,రక్తసిక్త అభివృద్ధిగా భావించక తప్పదనేది బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం.

ప్రభుత్వం ఏం చేయాలి??

ఈ ప్రమాదం నుండి ప్రభుత్వం,కంపెనీలు నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి.

1. కార్మికుల రవాణాకు కఠిన నిబంధనలు:

గూడ్స్ వాహనాల్లో కార్మికుల రవాణాను పూర్తిగా నిషేధించాలి. ప్రతి 20 కిలోమీటర్లకు పైగా ఉన్న మెగా ప్రాజెక్టుల్లో కార్మికులకు **ARAI** అనుమతి పొందిన సిబ్బంది బస్సులు, సీట్ బెల్టులు, స్పీడ్ గవర్నర్లు తప్పనిసరి చేయాలి.

2. సైట్ భద్రతా ఆడిట్:

ఖవ్డా లాంటి అన్ని రెన్యూవబుల్ పార్కుల్లో థర్డ్ పార్టీ రోడ్ సేఫ్టీ,వర్క్ ప్లేస్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి. రాత్రి పూట పనిని, రవాణాను పూర్తి గా నియంత్రించాలి.

ప్రతి సైట్ లో 24**X**7 అంబులెన్స్ సౌకర్యాల తో పాటు పూర్తి స్థాయిలో సుశిక్షితులైన వైద్యులు ఉండాలి.

3.కాంట్రాక్టర్ జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలి..

ప్రధాన డెవలపర్ కంపెనీ,తన సబ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి కూడా బాధ్యత వహించేలా చట్టం చేయాలి.ప్రమాదం జరిగితే కేవలం డ్రైవర్ పై కేసు కాకుండా, ప్రాజెక్ట్ హెడ్, సేఫ్టీ ఆఫీసర్ పై కూడా క్రిమినల్ చర్యలు ఉండాలనే భద్రతా నిపుణుల అభిప్రాయం శిరోధార్యం గా భావించాల్సిందే.

4. సముచిత నష్ట పరిహారం, ఉపాధికల్పన.

మృతుల కుటుంబాలకు కనీసం రూ. 25 లక్షల పరిహారం, గాయపడిన వారికి పూర్తి వైద్య ఖర్చులు, ఉపాధి భద్రతను కల్పించాలి. హరిత ఇంధనం పేరుతో మనం భవిష్యత్ తరాల కోం పర్యావరణ పరిరక్షణ ను

ఓ యజ్ఞం లా నిర్వహిస్తున్నామని చెప్పుకుంటున్నాం. కానీ వర్తమానంలో ఆ మహా యజ్ఞం లో క్రియాశీలకం గా పాలు పంచుకుంటున్న కార్మికులను బలిపశువులు గా మారుస్తున్నామనే భావన గుండెలను జలదరింప జేస్తోంది. నిన్న రాత్రి ఖవ్డా లో రాలిన ఏడు ప్రాణాలు మనకు ఒక హెచ్చరిక. అభివృద్ధి అంటే వేల మెగావాట్ల హరిత విద్యుదుత్పత్తి లెక్క మాత్రమే కాదు, ప్రతి మెగావాట్ వెనుక ఉన్న మనిషి ప్రాణం లెక్క కూడా జత కలవాలనేది కార్మిక సంఘాల వాదన.ఆ లెక్కను మరిచిన ఏ అభివృద్ధి సుస్థిరం కాదనేది ఐక్యరాజ్య సమితి నిర్దేశం కూడాను.

మన దేశ రహదారుల పై మన భద్రత – మన బాధ్యత అనేది అన్ని రకాల రోడ్డు యూజర్ల తో పాటు రోడ్డును నిర్మించేవారికి, ఆ రోడ్డుపై కార్మికులను తరలించే వాహనాల కు,వాటి యాజమాన్యానికీ వర్తించేలా చేసినప్పుడే రోడ్డు ప్రమాదాల రహిత భారతావని నిర్మాణం జరుగుతుందనే రహదారి భద్రత కార్యకర్త ల కల ఏ మేరకు నిజమౌతుందో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.

డాక్టర్ నీలం సంపత్,
ఫౌండర్ ప్రెసిడెంట్,
సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్,తెలంగాణ.
సెల్:9866767471.



స్వచ్ఛ ఇంధనమే సుస్థిర అభివృద్ధికి మార్గం : మంత్రి వివేక్ వెంకటస్వామి

అందరికీ అందుబాటు ధరలో స్వచ్ఛమైన ఇంధనం అందించడం, పునరుత్పాదక వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడమే సుస్థిర అభివృద్ధికి కీలకమని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ది మనోహర్ హోటల్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరల్డ్ స్టాండర్డ్స్ డే-2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి లక్ష్యం-7లో భాగంగా 'అందరికీ అందుబాటులో, స్వచ్ఛమైన ఇంధనం' అనే థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో బొగ్గు లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున సౌర విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని తప్పనిసరిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్లు, పరిశ్రమల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ స్వచ్ఛ ఇంధన పరిష్కారాలు నాణ్యత, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, ఉత్పత్తుల నాణ్యతకు బీఐఎస్ ప్రమాణాలు ఎంతో కీలకమన్న మంత్రి.. తాను విశాఖ ఇండస్ట్రీస్ స్థాపించిన సమయంలో బీఐఎస్ ధ్రువీకరణ ఎంతగానో ఉపయోగపడిందని, అన్ని యూనిట్లలో ఒకే నాణ్యతను పాటించడానికి అది దోహదపడిందని తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తుల నాణ్యతతో పాటే కార్మికుల



భద్రతకు, సురక్షిత పని వాతావరణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పరిశ్రమలకు సూచించారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

నరహరి రవీందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్లపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
అనారోగ్యంతో మృతి చెందిన నరహరి రవీందర్ రెడ్డి కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు రవీందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడాలి రమేష్, పిడిసిల్ల మాజీ సర్పంచ్ నాయనగంటి ప్రభాకర్ రెడ్డి, పార్లపల్లి సర్పంచ్ జోరుక సదయ్య, రామకృష్ణ, మాదం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షకు నిరసనగా బీజేపీ ఎస్సీ మోర్చా ధర్నా

మంగంపల్లి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి: గంధం ప్రవీణ్ కుమార్



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లిలో దళితుడిని ఆలయ ప్రవేశానికి అడ్డుకున్నారనే ఆరోపణలకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, డీఎస్పీతో పాటు వివిధ ఎస్సీ కుల సంఘాల మద్దతుతో జరిగిన ఈ ఆందోళనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కుల వివక్షకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం చేయడంతో పాటు ఆలయాల్లో అందరికీ సమాన ప్రవేశ హక్కు కల్పించాలని కోరారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్నగారి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్ది రాజు, వారణాశి కల్పన, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చిన్నకేశవులు, డీఎస్పీ నాయకులు, బీజేపీ జిల్లా నాయకులు, ఎస్సీ మోర్చా పదాధికారులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చల్లగరిగలో ఘనంగా సీసీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్



చిట్యాల, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) టోర్నమెంట్ మ్యాచ్‌లు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు బుధవారం భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ క్రీడాకారులను ఆత్మీయంగా పలకరించి, వారితో కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ స్వయంగా బ్యాట్ పట్టి మైదానంలో బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, స్నేహభావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. యువత తమ శక్తిసామర్థ్యాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లగరిగ గ్రామ సర్పంచ్ జంపన్న క్రీడాకారులను అభినందించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, సీసీపీఎల్ నిర్వాహక కమిటీ సభ్యులు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మ్యాచ్‌లను ఆసక్తిగా తిలకించారు.

శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం పనులు ప్రారంభం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



సంజీవన్ రావు పేట్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్ రావు పేట్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయ పునఃప్రారంభం, శిఖర గజస్తంభ మహోత్సవాలకు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయి. ఆలయాన్ని రంగులతో సుందరంగా అలంకరిస్తుండగా, బుధవారం గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఉత్తర ద్వారం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రవీణ్ పూజారి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కల్పించడం గ్రామస్తుల పూర్వసుకృతమని పేర్కొన్నారు. ఉత్తర ద్వార దర్శనం ఆధ్యాత్మికంగా విశేషమైనదని, భక్తులు స్వామివారి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. నాగ్‌నాథ్ పంతులు, ప్రవీణ్ పూజారి మాట్లాడుతూ సంజీవన్ రావు పేట్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు కూడా ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఓట్లు కావాలి.. ఆలయ ప్రవేశానికి అడ్డంకులా?

- ఎమ్మెల్యే సొంతూరిలోనే దళితులకు అవమానమా?
- మంగంపల్లి ఘటనపై అఖిలపక్ష ఐక్యవేదిక ఆగ్రహం..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
దళితుల ఓట్లు కావాలి.. కానీ వారు ఆలయంలోకి వెళ్లడానికి మాత్రం అభ్యంతరాలా? ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి వివక్షకు తావెక్కడుందని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సొంతూరైన మంగంపల్లిలో దళితుల ఆలయ ప్రవేశానికి అడ్డంకులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనను ఖండిస్తూ, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. మంగంపల్లిలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి గ్రామానికి వెళ్లి దళితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ తెలిపారు. గ్రామంలోని దళితులకు గత 40 ఏళ్లుగా ఆలయంలోకి ప్రవేశించే అవకాశం కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆలయంలోకి వెళ్లకుండా బయటే ఉండి మొక్కుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓట్ల సమయంలో దళితులు గుర్తుకొస్తారని, ఆలయ ప్రవేశం విషయంలో మాత్రం వివక్ష చూపడం దారుణమని సతీష్ యాదవ్ విమర్శించారు. నేటికీ దళితులను అంటరానివారిగా చూసే ధోరణి కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులకు విరుద్ధంగా వ్యవహరించే చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మంగంపల్లి ఘటనపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణల్లో వాస్తవాలు తేల్చి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ సతీష్ యాదవ్ కోరారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా చూడాలని, గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ యాదవ్, గంధం నాగరాజు, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, బీజేపీ రవి, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

స్వేచ్ఛా రథాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
వెట్టి చాకిరీ నిర్మూలనకు, కార్మికుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్, డీఎస్పీ బాలాజీ నాయక్‌తో కలిసి 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. వెట్టి చాకిరీకి గురైనవారు, బలవంతంగా పని చేయిస్తున్న సందర్భాలను గమనించినవారు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఖీమ్యా నాయక్ సూచించారు. ఈ ప్రచార రథం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించి పాటలు, అవగాహన కార్యక్రమాల ద్వారా కార్మికుల హక్కులు, వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించనుందని వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన గోడపత్రాలను విడుదల చేశారు. వెట్టి చాకిరీపై ఫిర్యాదులు, సహాయం కోసం 080-69434343 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఇన్‌చార్జి కార్మిక అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, స్వేచ్ఛా రథం బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

చండీదేవి అవతారంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



చౌటుప్పల్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం చండీదేవి అవతారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జినీ మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, వర్కల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, గుగులోతు అరుణ, పెద్ది స్వాతి, కిషోర్ శర్మ, చింతల కరుణ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పోలోజు శ్రీలత, ముటుకులోజు నీరజ, వనం మమత, సుజారోజు శోభారాణి, జూకంటి రేవతి, నిమ్మల అండాలు, మామిడి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి.. నలుగురు అరెస్ట్

సెల్‌ఫోన్ ధ్వంసం..

హత్య చేస్తామని బెదిరింపులు



వీణవంక, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి చేసి, సెల్‌ఫోన్ ధ్వంసం చేయడంతో పాటు హత్య చేస్తామని బెదిరించిన నలుగురిని వీణవంక పోలీసులు అరెస్ట్ చేశారు. అక్టోబర్ 2న నర్సింగాపూర్ గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో ఈ ఘటన జరిగింది. బ్లూకోల్ట్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ గడ్డం అంజనేయులు బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని వీడియో తీసేందుకు ప్రయత్నించగా, వారు వాగ్వాదానికి దిగి సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేసి, బైక్ కీని లాక్కొని బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వల్భాపూర్‌కు చెందిన ఊకంటి వేణు (27), ఊకంటి రుత్విక్ (26), నర్సింగాపూర్‌కు చెందిన దాసారపు రామ్మోహన్ (26), బోయిని అరవింద్ (26)లను అక్టోబర్ 14న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



చౌటుప్పల్, అక్టోబర్ 14(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని పాల్గొన్ని మహిళా విజేతలకు బహుమతులు అంద జేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎండి అతహర్ పాషా, చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా , సెక్రెటరీ లయన్ దాచేపల్లి రాజు, ట్రెజరర్ లయన్ బత్తిని రఘు , ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మొగుదాల రమేష్ , పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కొసనం రారెడ్డి , లయన్ చింతల ప్రభాకర్ రెడ్డి , లయన్ వనం రాజుగారు, లయన్ పోలోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి ధర్నా చౌక్‌లో ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా కోఆర్డినేటర్లు అహ్మద్ హుస్సేన్, పరశురాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను సీనియారిటీ ఆధారంగా క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం, పీఆర్సీ బకాయిలు, ప్రసూతి సెలవులు, ఇంక్రిమెంట్లు కల్పించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, వారణాసి కల్పన, బండారు కుమారస్వామి, నక్క మహేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, గంధం ప్రవీణ్, అరవింద్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు

కుచనపల్లిలో ప్రహరీ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు



హుస్నాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ఆర్‌సీ)
కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు హుస్నాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ తెలిపారు. హుస్నాబాద్ మండలం కుచనపల్లి గ్రామంలో సర్వే నంబర్ 438/లూలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బోర్లు, మోటార్లు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు మంజూరు కావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లోనూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని భూక్య సంపత్ నాయక్ పేర్కొన్నారు.

ధర్మారంలో ఫామ్‌పాండ్ పనులను పరిశీలించిన పీడీ రఘువరన్

ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి



కోరుట్ల రూరల్, అక్టోబర్ 13 (తెలంగాణ వాణి)
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో చేపడుతున్న ఫామ్‌పాండ్ పనులను డీఆర్డీఏ పీడీ రఘువరన్ పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, ఫామ్‌పాండ్ల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశమై, ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సారక్క గద్దెల వద్ద కొబ్బరికాయల దుకాణానికి అడ్డంకులు?

పోసాన్‌పల్లి సర్పంచ్‌పై దుకాణ యజమాని సతీష్ ఆరోపణలు



కొమురవెల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల పరిధిలోని సారక్క గద్దెల సమీపంలో కొబ్బరికాయల దుకాణం ఏర్పాటుకు పోసాన్‌పల్లి సర్పంచ్ జెర్రిపోతుల నర్సింహులు అడ్డుకుంటున్నారని దుకాణ యజమాని తుక్కోజి సతీష్ ఆరోపించారు. తాను గత కొన్నేళ్లుగా అక్కడ కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నానని, ప్రస్తుతం దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసి, తనకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. తన జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని సతీష్ విజ్ఞప్తి చేశారు.

బుద్ధ ధర్మం మానవత్వాన్ని ప్రబోధిస్తుంది

అంబేడ్కర్ 70వ ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం సందర్భంగా రక్తదానం



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి):
బుద్ధ ధర్మం మానవత్వాన్ని ప్రబోధిస్తూ సమానత్వం, ప్రేమ, కరుణ, అహింసను బోధిస్తుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన 70వ ధమ్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా మానవులందరూ సమానమేనని సందేశాన్ని బౌద్ధ ధర్మం అందిస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ బౌద్ధ ధర్మ స్ఫూర్తితో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా 26వసారి రక్తదానం చేసిన డాక్టర్ బండారు శ్రీనివాస్, నాలుగోసారి రక్తదానం చేసిన నిరంజన్ గౌడ్‌ను శంకర్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శివప్రసాద్, చందాపూర్ హెచ్ఏం బొజ్జిబాబు, ఆస్పత్రి సిబ్బంది లక్ష్మణ్ నాయక్, లక్ష్మి, సంతోష్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట: అక్టోబర్14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు దుర్గామాత అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు బుధవారం నాడు మహా చండీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మహాదేవుని రాజ్ వీర్, గుడికందుల సదానందం, వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, కీసరి రాజీవ్, స్వామిశెట్టి శేఖర్, ముదరబోయిన రాజు, నల్లోండ వంశీ, పోలబోయిన ప్రణయ్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో కూలిన చిలుకూరు పీహెచ్‌సీ ప్రహరీ గోడ.. పట్టించుకోని అధికారులు!

రెండేళ్లు గడుస్తున్నా పునర్నిర్మాణం ఊసేలేదు.. ఆస్పత్రికి భద్రత కరువు



చిలుకూరు, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి):
సూర్యాపేట జిల్లా చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ 2024లో వచ్చిన వరదలకు కూలిపోగా, ఇప్పటికీ పునర్నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు వైద్య సేవలందించే ఈ ఆస్పత్రికి ప్రహరీ లేకపోవడంతో వీధి కుక్కలు, పశువులు ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నాయని, రోగులు, సిబ్బందికి భద్రత లేకుండా పోయిందని చెబుతున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు నిత్యం ఆస్పత్రికి వస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రహరీ గోడ లేకపోవడం ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కూలిన ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు వెంటనే చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వార్డ్ మెంబర్స్ ఫోరం అంతర్గాం మండల అధ్యక్షుడిగా కాంపెల్లి సంతోష్



పెద్దపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):
వార్డ్ మెంబర్స్ ఫోరం అంతర్గాం మండల అధ్యక్షుడిగా కాంపెల్లి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తనను ఎన్నుకున్న తోటి వార్డు సభ్యులకు, నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్స్ ఫోరం అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి, మహేష్, జిల్లా ఇన్‌చార్జి తప్పట్ల మోహన్, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి స్వరూపకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారి హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని సంతోష్ పేర్కొన్నారు.

వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ టౌన్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి విలేఖరి)
వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగకుండా, రైతులకు సకాలంలో సేవలు అందిస్తూ ధాన్యం సేకరణను సజావుగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై రూపొందించిన గోడప్రతులను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
నిజామాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)



నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపా టలతో సందడి చేశారు. దాండియా, కోలాటాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. అందంగా



అలంకరించిన బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



అక్రమ వైద్యంపై కఠిన నిఘా

మంచిర్యాల,అక్టోబర్ 14 (తెలంగాణ వాణి):
అర్హత లేకుండా వైద్యం చేసే వారితో పాటు అక్రమ వైద్య విధానాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ తెలిపారు. నకిలీ వైద్యానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 600కు పైగా కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భస్రావాలు, అనవసర వైద్య పరీక్షలు, కమీషన్ల కోసం రోగులను ఇతర ఆసుపత్రులకు మళ్లించే వ్యవహారాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. అర్హతకు మించి వైద్య సేవలు అందించినా, అనుమతులు లేకుండా చికిత్స చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆధారాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులపై దాడులు, బెదిరింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం, నకిలీ వైద్యం, అనవసర పరీక్షలు వంటి అంశాలపై ప్రజలు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని కోరారు.

ఉద్యోగులకు వైద్య సేవలపై టీఎన్జీవో పరిశీలన

ఎన్ఈహెచ్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: గడియారం శ్రీహరి



మంచిర్యాల, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)
మంచిర్యాల పట్టణంలోని వసుధ ఆసుపత్రి, వైష్ణవి దంత వైద్యశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్ఈహెచ్ఎస్ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా పథకం ద్వారా చికిత్స పొందుతున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను కలిసి వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ.. జిల్లాలోని 16 ఆసుపత్రుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఎన్ఈహెచ్ఎస్ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలతోపాటు శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, గుండేటి నాందేవ్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం



ఆదిలాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
జిల్లాలోని గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన పఠన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులు, యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు, డిజిటల్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. మల్లెపూల నర్సయ్య తెలిపారు.జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో మొత్తం 18 అంశాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డీఈఓ మాధవి, డీపీఓ రమేష్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, అదర్ట్ ఎడ్యుకేషన్ డీడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. సురేష్ బాబు, డిప్యూటీ లైబ్రేరియన్ కృతిన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి

జనక్ ప్రసాద్ నాయకత్వంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి పోరాటం



మందమర్రి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)
సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం ఏరియా డిప్యూటీ సెక్రటరీ వై. సత్యనారాయణ తెలిపారు. బుధవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీ గని వద్ద ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించిన సింగరేణి లాభాల వాటాతోపాటు కార్మికులందరికీ ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సొంతింటి కల సాకారం, ఆసుపత్రుల ఆధునికీకరణ, ఏరియా ఆసుపత్రుల్లో మెడికల్ బోర్డుల నిర్వహణ, పేర్ల సవరణతోపాటు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు కార్మికులందరూ మద్దతుగా నిలవాలని వై. సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్నకొండ ఆంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ దేవసాని మల్లికార్జున్, మిట్ట పోశం, మట్టపర్తి వెంకటేశ్వర్లు, సల్ల ప్రభాకర్, మేదర్ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, నారిసెట్టి వెంకన్న, గోలి రామానుజం, సింగతి మొగిలి, పోగుల రమేష్, పుష్పరాజ్, కృష్ణవేణు, బత్తుల రమేష్, జేఎన్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

పొంగ్రి,తానూర్ బాసరలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



నిర్మల్ - ముధోల్: అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
నిర్మల్ జిల్లా జిల్లాలోని పొంగ్రి, తానూర్, బాసర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.భైంసా మండలం పొంగ్రి గ్రామ సర్పంచ్ ఆకాశ్ పటేల్ మాతృమూర్తి,తానూర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రాజేశ్వర్ రావు,బాసర మండల కేంద్రానికి చెందిన వినాయక్ దేశ్‌పాండే మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను విట్టల్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,మాజీ జడ్పీటీసీ బుచ్చన్న,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి
నిజామాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి):



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ శిబిరాల్లో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, ముసాయిదా ఓటరు జాబితాతో పాటు ఫారం-6, 7, 8లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7, వివరాల సవరణలు, చిరునామా మార్పులకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన ఓటర్లు ముసాయిదా జాబి తాలో తమ పేర్లను పరిశీలించుకోవడంతోపాటు, అవసరమైన మార్పులు, సవరణల కోసం సమీప పోలింగ్ కేంద్రంలో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆదిలాబాద్ జిల్లాను 'సురక్షిత్' జాబితాలో నిలపాలి: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
జిల్లాలో హెచ్ఐవీ బాధితులందరికీ ఉచితంగా అవసరమైన మందులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. నాకో డైరెక్టర్ జనరల్ డా. రాకేష్ గుప్తా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, మిస్ ఇండికేటర్ విభాగంలో ఆదిలాబాద్‌ను 'సురక్షిత్' జాబితాలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త నిల్వలను పెంచాలని, ఈ నెల 27న జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం పనితీరుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సాధన, అదనపు వైద్యాధికారి డా.ఈశ్వర్ రాజ్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నాగరాజు, ఏఆర్‌టీ డాక్టర్ పద్మిని, అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫైళ్ల పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారం చూపాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ టౌన్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి విలేఖరి):
కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల్లో పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సెక్షన్ల సూపరిం టెండెంట్లతో నిర్వహించిన సమీక్షలో పెండింగ్ ఫైళ్లు, ప్రజా వినతుల పరిష్కారంపై సమీక్షించారు. ప్రజల అర్జీలను నిబం ధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, అనవసర జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ ఓ ప్రవీణ్, సెక్షన్ సూపరిం టెండెంట్లు స్వాతి, సంధ్య, మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

డాక్టర్ శుభశ్రీకి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి శుభాకాంక్షలు



నిర్మల్ - భైంసా: అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన గైక్వాడ్ గంగాధర్ కుమార్తె డాక్టర్ శుభశ్రీ భైంసా ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ టౌన్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి విలేఖరి)
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కళాశాలను తనిఖీ చేసిన ఆయన పారిశుధ్య నిర్వహణ, సిలబస్ పూర్తి, ప్రాక్టికల్ విద్యాబోధనపై ఆరా తీశారు. విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించాలని, వారి భద్రతకు ప్రాధాన్య మివ్వాలని ఆదేశించారు. కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ మంజుల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీజీపీ సీవీ ఆనంద్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ భేటీ

: హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ బుధవారం రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణలో నివసిస్తున్న అమెరికా పౌరులు ఇక్కడి అమెరికన్ కంపెనీల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా ఈ భద్రతా విషయాలలో పోలీస్ శాఖ ఎలా సమన్వయంతో, ప్రోయాక్టివ్‌గా పనిచేస్తున్నదో డీజీపీ సీవీ ఆనంద్ వారికి వివరించారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

పారదర్శకంగా అంగన్వాడీ టీచర్ నియామక ఇంటర్వ్యూలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి):
ఇంద్రవెల్లి మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో అధికారులతో కలిసి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని, అర్హులైన అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పిస్తూ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. మండలంలో 9 టీచర్ పోస్టులకు అర్హత సాధించిన 56 మందిలో 48 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో మెరిట్, నిబంధనలకే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిడబ్లుఓ మిల్కా, డిహెచ్వోఓ డా.సాధన, గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణ అధికారి జగన్, సిడిపిఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహాచండీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ శ్రీ మహాశక్తి ఆలయంలో అమ్మవారు మహాచండీ దేవి (కూష్మాండ) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారిని పసుపు, కుంకుమలతో విశేషంగా అలంకరించగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో సరస్వతీ పూజ, సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించనున్నారు. రతన్ కుమార్ బృందంతో నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాత్రి 9 గంటలకు నిర్వహించే దాండియాలో పాల్గొనే భక్తులు ఎరుపు రంగు దుస్తుల కోడ్‌తో రావాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



శంకరపట్నం, అక్టోబర్ 14,(తెలంగాణ వాణి)
బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని బుధవారం ఆముదాలపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి మొగిలి గౌడ్, ఉప సర్పంచ్ దొంగల రమేష్ సిబ్బందికి వస్త్రాలను అందజేశారు.పండుగల సందర్భంగా సిబ్బందితో ఆనందాన్ని పంచుకోవడం, వారిలో పండుగ ఉత్సాహాన్ని నింపడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పారిశుధ్యం, ప్రజలకు అవసరమైన సేవలందించడంలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, రమేష్, పంచాయతీ కార్యదర్శి నవీన్ చైతన్య రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిమితికి మించి గ్రానైట్ రవాణా.. ప్రమాదాలకు ఆస్కారం

- నిబంధనలు పాటించని వాహనాలతో ప్రజల భద్రతకు ముప్పు
- ఓవర్‌లోడ్ వాహనాలను అరికట్టాలి
- గ్రామస్తులు, వాహనదారుల డిమాండ్



కరీంనగర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి):
జిల్లాలోని గ్రానైట్ క్వారీల నుంచి భారీ వాహనాల్లో రాళ్లను తరలిస్తున్న తీరుపై గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిమితికి మించి లోడుతో పాటు బ్రేక్‌లైట్లు, పార్కింగ్ లైట్లు వంటి భద్రతా ఏర్పాట్లు లేకుండా కొన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రహదారులు దెబ్బతినడంతోపాటు రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల బరువును తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రానైట్ రాళ్లను సురక్షితంగా బిగించని వాహనాలపై చర్యలు తీసుకోవడంతోపాటు, దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దళితుల ఆలయ ప్రవేశానికి అడ్డంకులు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే

- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు

కొమ్ము చెన్నకేశవులు మాదిగ



వనపర్తి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో దళిత మాదిగ కుటుంబాల ఆలయ ప్రవేశానికి అడ్డంకులు సృష్టిస్తూ కుల వివక్షకు పాల్పడుతున్నారనే ఆరోపణలను నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, బీజేపీ, డీఎస్పీ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ, దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులకు విరుద్ధమని అన్నారు. మాసాని సుధీర్‌ను కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నేరం రుజువైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించి, ఆలయ ప్రవేశ హక్కును పరిరక్షించాలని అధికారులను కోరారు. న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు పుట్టపాగ అజయ్, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకుడు గువ్వల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు కొమ్ము చెన్నయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పానుగంటి సురేష్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అమ్మవారికి 108 నైవేద్యాల సమర్పణ

కోరుట్ల రూరల్, అక్టోబర్ 13 (తెలంగాణ వాణి)
జగన్మాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి 108 నైవేద్యాలు సమర్పించారు. కోరుట్ల మండలం చిన్నమెట్‌పల్లి గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి మహిళలు నిత్య కుంకుమార్చనలో పాల్గొన్నారు. రాత్రి వేళలో 108 నైవేద్యాలను సమర్పించి భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుటుంబ వివాదాలతో పరస్పర దాడులు

కొర్కల్‌లో రెండు ఘటనలు.. పలువురికి గాయాలు

వీణవంక, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి):
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కొర్కల్ గ్రామంలో కుటుంబ వివాదాలు పరస్పర దాడులకు దారితీశాయి. రెండు వేర్వేరు ఘటనల్లో పలువురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన మహమ్మద్ అజరుద్దీన్‌పై ఇద్దరు వ్యక్తులు కర్రలతో దాడి చేయగా, అతని తల్లి కూడా గాయపడినట్లు ఫిర్యాదు అందింది. మరో ఘటనలో మహమ్మద్ అజీరా ఇంట్లోకి చొరబడిన నలుగురు వ్యక్తులు ఆమె భర్తపై దాడి చేయగా, అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆమెకు గాయాలయ్యాయి. తనను చంపుతామని బెదిరించినట్లు అజీరా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

నాగులపేటలో ఘనంగా దుర్గమ్మ తల్లి బోనాల జాతర



కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 13 (తెలంగాణ వాణి):
కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి గంగజల భాస్కర్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు ప్రణాళిక

సబ్‌స్టేషన్ల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి):
వచ్చే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని నిరంతర సరఫరాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో నూతన సబ్‌స్టేషన్ల భూ సమస్యలను పరిష్కరించాలని, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, అవసరమైన విద్యుత్ సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. వేసవి ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



వేములవాడ, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో న్యాయమూర్తులు, మహిళా న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ, బార్ అసోసియేషన్‌లో తొలిసారిగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. పూలతో బతుకమ్మను పేర్చినట్లే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిట్టల మనోహర్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు మొగిలి సుజాత, పడిగేల మమత, బూర సరిత, కొడిమ్యాల సంగీత, గుజ్జె అపర్ణ, జక్కుల పద్మ తదితరులతో పాటు కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గొంటి శంకర్, జాయింట్ సెక్రటరీ కనికరపు శ్రీనివాస్, ట్రెజరర్ జెట్టి శేఖర్, మాజీ అధ్యక్షులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టపరమైన నేరం

నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జెండర్ స్పెషలిస్ట్ కవిత



నర్సాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
బాల్య వివాహాలు చట్టపరమైన నేరమని జెండర్ స్పెషలిస్ట్ కవిత అన్నారు. బుధవారం నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామంలో సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి, గ్రామ కార్యదర్శి శ్రావణి సింధూజ, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆశా కార్యకర్త రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాంగ్ సైడ్‌లో వెళ్తే చర్యలు తప్పవు

నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ప్రత్యేక నిఘా: ఎస్సై రంజిత్ రెడ్డి



నర్సాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
నర్సాపూర్ పట్టణంలోని జాతీయ రహదారి 765డీపై ఎదురుదిశలో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రంజిత్ రెడ్డి హెచ్చరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నేటి నుంచి నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనదారులు నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించి రహదారి భద్రతకు సహకరించాలని కోరారు.

విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .



ఆదిలాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
తలమడుగు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రామాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలి. గ్రామాల లో జరుగుతున్న ప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచార వ్యవస్థను పెంపొందించుకోవాలి. ఈ ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, ఎస్ఐ డి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 125 రోజుల ఉపాధి కల్పించాలి

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ టౌన్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)
వివిజి రామ్‌జీ పథకం కింద జాబ్ కార్డులు కలిగిన అర్హులందరికీ 125 రోజుల ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, తద్వారా గ్రామీణ పేదలకు ఉపాధితోపాటు భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ రాథోడ్ రమేశ్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా.. విక్రయాలపై పోలీసుల కొరడా



ధర్మారం, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)
పెద్దపల్లి జిల్లాలో పోలీసులు గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలపై నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ధర్మారం మండలంలోని దొంగతూర్తి గ్రామంలో పోలీసు ప్రత్యేక తనిఖీలు చేపడుతుండగా గ్రామ శివారులో మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని రంగంపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ తాజ్ బాబా అనే వ్యక్తి గంజాయితో ఉండగా అతడిని ధర్మారం ఎస్సై ఏంబడి శ్రీకాంత్ చాకచక్యంగా పట్టుకొని నిందితుని వద్ద ఉన్న 45 గ్రాముల గంజాయి స్వాధీనపరుచుకున్నారు. అనంతరం అట్టి దానిని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

పండుగ వేళ.. గొర్రెల దొంగలపై నిఘా!



తిమ్మాపూర్ అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)
పండుగల సమయంలో గొర్రెల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు రాత్రివేళల్లో గస్తీ పెంచాలని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ భాసవేని మల్లేశం యాదవ్ కోరారు. కరీంనగర్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్‌లో మంగళవారం రాత్రి గొర్రెల దొడ్డిపై దొంగలు దొంగతనానికి యత్నించిన నేపథ్యంలో బాధితులు మారం రవి యాదవ్, మారం సంపత్ యాదవ్, కొమ్ము కొమురయ్య యాదవ్‌లను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెల దొంగతనాల సమస్యను ఇప్పటికే పోలీస్ కమిషనర్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం బాధితులతో కలిసి ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో యూనియన్ డైరెక్టర్ కాల్వ సురేష్ యాదవ్, అల్గునూర్ సహకార సంఘం అధ్యక్షుడు మెండ శంకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు వేల్పుల సంతోష్ యాదవ్, తమ్మినవేని ఓదెలు యాదవ్, పొలగాని మహేష్ యాదవ్ పాల్గొన్నారు.ఖ

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

నర్సాపూర్‌లో పట్నంలో పుడ్ పాయిజన్ విషాదం

చికిత్స పొందుతూ యువకుడు మృతి!

నర్సాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో భోజనం చేసి అస్వస్థతకు గురైన వారిలో సాయిరాం అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.వివరాల్లోకి వెళితే.. నర్సాపూర్ పట్టణంలోని వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన 15 మంది అస్వస్థతకు గురికాగా, వారిలో చికిత్స పొందుతున్న సాయిరాం అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.రెస్టారెంట్‌లో భోజనం చేసిన 15 మందిలో 14 మంది అస్వస్థతకు గురి నర్సాపూర్ పట్టణంలోని వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన 15 మందిలో 14 మంది అస్వస్థతకు గురై నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో సాయిరాం అనే యువకుడి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయిరాం మృతి చెందినట్లు సమాచారం.రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబంలో తీరని విషాదంరోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సాయిరాం కుటుంబానికి ఈ ఘటన తీరని శోకాన్ని మిగిల్చింది. కష్టముండే కన్న కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబానికి అండగా ఉండాల్సిన కుమారుడు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయింది.ఘటనపై సమగ్ర విచారణ జరపాలిఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని నర్సాపూర్ పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఆహారం నాణ్యత, ఆహార భద్రత ప్రమాణాల అమలు, భోజనానికి గల కారణాలపై సంబంధిత అధికారులు పరిశీలన జరిపి, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఒకవైపు అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు.. మరోవైపు యువకుడి మృతితో కన్నీరుమున్నీరవుతున్న కుటుంబం.. ఈ ఘటన నర్సాపూర్‌లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆహార భద్రత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: సీపీ డా. ఎం. రమేష్



హైదరాబాద్/శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి విలేకరి)

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్ డీసీపీ పుష్ప, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, షీ టీమ్స్ డీసీపీ సృజన, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏవో జ్యోతిర్మయి, పోలీసు అధికారులు, కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిఖని ఆర్సీఓ క్లబ్‌లో ఘనంగా దాండియా వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుల సంధ్యారాణి



పెద్దపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)

గోదావరిఖని పట్టణంలోని ఆర్సీఓ క్లబ్‌లో చారుసా దాండియా కార్యక్రమ నిర్వాహకురాలు జ్ఞాన జ్యోతి ఆధ్వర్యంలో దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి దాండియా నృత్యం చేసి సందడి చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు మహిళల్లో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీవాణి, ప్రవంతి, బాలకిషన్, రాజ్యలక్ష్మి, శ్రీజ, మౌనిక, మణి, పవన్, తిరుమలేశ్వరి, స్వప్న, ప్రియాంక, మహీ, స్వీటీ, మానస, కార్తీక్, విశాల్, హర్షవర్ధన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. ప్రసూనాంబ

జగిత్యాల, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఎన్. ప్రసూనాంబ బుధవారం ఐడీఓసీలో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను ఈ పదవికి నియమించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే.వై. ప్రసాద్, కలెక్టరేట్ ఏవో కిషన్‌తో పాటు సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నవాపేటలో బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సర్పంచ్ గుల్లా రజిత రాజు



చిగురుమామిడి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి విలేకల)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాపేట గ్రామంలో బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ గుల్లా రజిత రాజు తెలిపారు. మహిళలు బతుకమ్మ ఆడుకునే చౌరస్తాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆటస్థలాలను చదును చేసి పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ దీపాలతో పండుగ వాతావరణం నెలకొన్నదని, చిన్నారుల నుంచి పెద్దల వరకు మహిళలందరూ ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలి..

పంటలు ఎండిపోకుండా విద్యుత్ సరఫరా చేయాలి



జగిత్యాల, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. జగిత్యాలలో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా--2026లో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు శాస్త్రీయ సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని, శాస్త్రీయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పంటలు ఎండిపోకుండా అవసరమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులు, ఉత్తమ వ్యవసాయ అధికారులను సన్మానించారు. వ్యవసాయ పరిశోధనలు, ఆధునిక సాగు పద్ధతులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ, మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

భక్తులకు మహా అన్నప్రసాద వితరణ



తిమ్మాపూర్ అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎల్ఎండీ కాలనీలోని రామ్‌లీలా మైదానంలో శ్రీదేవి యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న 19వ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ బీజేపీ కార్పొరేటర్ కేపీపీ చంద్ర శ్రీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం అందిస్తున్న యువసేన సభ్యులను అభినందించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీదేవి యువసేన నిర్వాహకులు బట్టు కరుణాకర్, భవానీ దీక్షాపరులు, యువసేన కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్



హుస్నాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ఆర్‌సీ)

భారత పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వంతో జీవించే హక్కును కల్పించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ అన్నారు. అంబేద్కర్ 1956లో నాగ్‌పూర్‌లో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన దమ్మదీక్ష దివస్‌ను పురస్కరించుకొని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రాధాన్యత, సమానత్వ విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు, జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర వెంకన్న గౌడ్, ఇరుగు రమేష్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు అబ్బరవేని రవీందర్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య, నాంపల్లి సమ్మయ్య, గాజుల చంద్రయ్య, పెట్టుగడి కనకరాజు, కత్తుల సమ్మరాజు, సట్ల అజయ్, పొడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన వితరణ



జమ్మికుంట, అక్టోబర్ 14,(తెలంగాణ వాణి ప్రతినిధి) :

పట్టణంలోని 12వ వార్డులో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం సుభాష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యువతను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించడంతో పాటు అన్నదానం ద్వారా సేవాభావాన్ని చాటుతున్న సుభాష్ యూత్ సభ్యుల కృషిని ప్రశంసించారు.

మల్లన్న పరిసరాల్లో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్



కొమురవెల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

కొమురవెల్లి మల్లన్న దేవస్థానం పరిసరాల్లోని ఎల్లమ్మ గుడికి వెళ్లే రహదారిపై చేపడుతున్న నిర్మాణాలకు అనుమతులు రద్దు చేసి, పనులను వెంటనే నిలిపివేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. రహదారిపై నిర్మాణాలతో దారి ఇరుకుగా మారి భక్తులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. దేవస్థానం, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దిపడగ కృష్ణారెడ్డి, తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, సార్ల యాదయ్య, మేకల కృపాకర్, గాంధారి శ్రావణచారి, ఆరుట్ల దయానంద్, మల్లం అంజయ్య, తేలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతో భజనలు.. ఘనంగా దేవి నవరాత్రులు



పెద్దశంకరంపేట, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం విరోజిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు భవానీ దీక్షాపరులు, గ్రామస్థులు మండపం వద్ద భజనలు, కీర్తనలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, నైవేద్యాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్, బాదినపల్లి శివకుమార్, నక్క నరసింహులు, కుమ్మరి సాయిలు, నరేష్, చిట్టి, భాను, మల్లేశం, ఉపేందర్, యాదగిరి, నక్క సాయిలు, దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ సభ్యులు, అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చెరు, అక్టోబర్ 14, (తెలంగాణ వాణి)

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం పటాన్ చేరు పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,

సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రకాష్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, మాణిక్ ప్రభు, మల్లేష్, వినోద్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ

సొంత ఖర్చులతో బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి



నర్సాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం అచ్చంపేట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి తన సొంత ఖర్చులతో బట్టలు కొనుగోలు చేసి బుధవారం పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణి సింధుజ, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆశా కార్యకర్త రాణి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాగేశ్వరిలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



తిమ్మాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలకు నృత్యాలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థల కోశాధికారి గంద్ర శోభాదేవి మాట్లాడుతూ యువత తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. ఉత్తమ బతుకమ్మలను రూపొందించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర . శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు విశ్వనాథ్ వినోద్, సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఫార్మసీ ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్. రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి: సీఐ బర్ల అనిల్



తిమ్మాపూర్, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ బర్ల అనిల్ కోరారు. బుధవారం సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి భద్రతా నియమాలు పాటించాలని, ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. నేరాలు, అనుమానాస్పద కార్యకలాపాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

సింగరేణి కార్మిక గర్జన సభకు తరలిన నాయకులు



ధర్మారం, అక్టోబర్ 14 (తెలంగాణ వాణి)

గోదావరిఖని సింగరేణి మైదానంలో బుధవారం నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభకు ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్న ఈ సభకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు నాయకులు బస్సుల్లో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మేడారం పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ముత్యాల బలరామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు కే. బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్‌రెడ్డి, పాకాల రాజయ్య, రాచూరి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, దొనికిని తిరుపతి గౌడ్, కత్తెర్ల కొమురయ్య, కూరపాటి శ్రీనివాస్, అమరపెల్లి నారాయణ, గాజుల రాజు, దేవి వంశీకృష్ణ, అజ్మీర శ్రీనివాస్, అర్ధవెల్లి రాము, దేవి రాజారాం, కాంపల్లి అపర్ణ, లత తదితరులు పాల్గొన్నారు.

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



హేజిల్‌వుడ్ దెబ్బకు దక్షిణాఫ్రికా విలవిల

డర్బన్, అక్టోబరు 13: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ప్రత్యర్థి నిర్దేశించిన 421 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోతున్నారు. నాలుగో రోజు నుంచి పట్టుదలగా ఆడుతున్న ఎడెన్ మార్క్‌రమ్ (75 నాటౌట్) ఒంటరి పోరాటం చేస్తున్నా, మరోవైపు సహకరించే బ్యాటర్లు లేకపోవడంతో జట్టు కష్టాల్లో పడింది. ఐదో రోజు తొలి సెషన్‌లో ఆసీస్ బౌలర్లు విజృంభించడంతో దక్షిణాఫ్రికా విజయావకాశాలు మరింత సన్నగిల్లాయి. మార్క్‌రమ్ క్రీజులో పాతుకుపోయి పరుగులు సాధించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కీలక దెబ్బ కొట్టాడు. అప్పటికే మూడు వికెట్లు తీసిన అతడు, ఒకే ఓవర్లో మార్కో యాన్సెన్ (35), సైమన్ హార్మర్ (0)లను పెవిలియన్‌కు పంపాడు. అంతకుముందు కైలీ వెర్రియన్ (1)ను రెన్‌షా ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెరిగింది. ఐదు వికెట్ల ఘనత సాధించిన హేజిల్‌వుడ్.. ఆసీస్ విజయానికి మార్గం సుగమం చేశాడు. ఒక దశలో 155 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా, హేజిల్‌వుడ్ ధాటికి 201 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం మార్క్‌రమ్‌కు జతగా కేశవ్ మహారాజ్ క్రీజులో ఉన్నాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో 200కుపైగా బంతులను ఎదుర్కొన్న మార్క్‌రమ్ అర్ధశతకంతో పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే దక్షిణాఫ్రికా విజయానికి ఇంకా 220 పరుగులు అవసరం కాగా, ఆస్ట్రేలియా రెండు వికెట్లు తీస్తే విజయం సాధిస్తుంది. పరిస్థితులను చూస్తే ఆసీస్ గెలుపు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాఫ్రికా ఓటమిని తప్పించుకోవాలంటే మార్క్‌రమ్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడటంతోపాటు చివరి వికెట్ల నుంచి గట్టి సహకారం లభించాల్సి ఉంది.



వెస్టిండీస్ ఆటగాళ్లకు ఐసీసీ మందలింపు

దుబాయ్, అక్టోబరు 13: భారత్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు విజయం సాధించినప్పటికీ, ఆ జట్టు ఆటగాళ్లు రోవ్‌మన్ పావెల్, షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్‌లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నుంచి మందలింపు ఎదురైంది. మైదానంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఇద్దరికీ ఒక్కొక్క డీమెరిట్ పాయింట్ విధించినట్లు సమాచారం. అక్టోబరు 9న రాంచీలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ సందర్భంగా వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ బ్యాట్‌తో బంతిని బాదిన ఘటనను ఐసీసీ పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే బ్యాటర్ షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన వ్యవహారంపైనా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలకు సంబంధించి పావెల్, రూథర్‌ఫర్డ్‌లను ఐసీసీ మందలించడంతో పాటు ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్ కేటాయించినట్లు వార్తలు వెల్లడించాయి. అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆటగాళ్లు ఐసీసీ ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. మైదానంలో అనుచిత ప్రవర్తన, అంపైర్ల నిర్ణయాలపై అసహనం వ్యక్తం చేయడం వంటి ఘటనలపై నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. భారత్‌పై రెండో టీ20లో విజయం సాధించిన వెస్టిండీస్‌కు ఈ పరిణామం ఎదురైంది. అయితే ఈ చర్యలపై పూర్తి వివరాలు, అధికారిక ప్రకటనకు సంబంధించిన సమాచారం స్పష్టంగా అందుబాటులోకి రావాల్సి ఉంది.

ఆస్ట్రేలియా పర్యటనకు ఇంగ్లండ్ జట్లు ప్రకటన

లండన్, అక్టోబరు 13 : పాకిస్థాన్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘన విజయం సాధించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతోంది. నవంబరులో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) జట్లను ప్రకటించింది. రెండు ఫార్మాట్లలోనూ హ్యారీ బ్రూక్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం సెలెక్టర్లు వేర్వేరుగా జట్లను ఎంపిక చేశారు.ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో పేసర్ జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కింది. గాయం నుంచి కోలుకున్న జాకబ్ బెథెల్ వన్డే, టీ20 రెండు జట్లలోనూ స్థానం సంపాదించాడు. మరోవైపు యువ ఆటగాళ్లు ఎడీ జాక్, థామస్ రే తొలిసారి టీ20 జట్టులోకి ఎంపికయ్యారు. అయితే, శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ జోస్ బట్లర్ ఈ పర్యటనకు దూరమయ్యాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య నవంబరు 13న పెర్త్‌లో తొలి వన్డే జరగనుంది. నవంబరు 15న అడిలైడ్ ఓవల్‌లో రెండో వన్డే, నవంబరు 18న మూడో వన్డే నిర్వహించనున్నారు. అనంతరం నవంబరు 21 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో రెండు ఫార్మాట్లలోనూ రాణించి సిరీస్‌లను కైవసం చేసుకోవాలని ఇంగ్లండ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంగ్లండ్ వన్డే జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, జో రూట్, హెన్రీ క్రొకొంబె, సామ్ కరన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, సోనీ బేకర్, టామ్ బ్యాంటన్.

ఇంగ్లండ్ టీ20 జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బ్యాంటన్, జాకబ్ బెథెల్, జేమ్స్ కోల్స్, జోర్డన్ కాక్స్, హెన్రీ క్రొకొంబె, సామ్ కరన్, లియామ్ డాసన్, అనేరిన్ డొనాల్డ్, ఎడీ జాక్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, థామస్ రే, ఫిల్ సాల్ట్, ల్యూక్ వుడ్.



దక్షిణాఫ్రికాపై ఆసీస్ ఘన విజయం

డర్బన్, అక్టోబరు 13: ప్రపంచ టెస్టు ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు సొంతగడ్డపై భారీ ఎదురుదెబ్బ తగిలింది. గత రెండేళ్లుగా స్వదేశంలో టెస్టుల్లో ఓటమి ఎరుగని సఫారీ జట్టుకు ఆస్ట్రేలియా బ్రేక్ వేసింది. డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ 214 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగో ఇన్నింగ్స్‌లో జోష్ హేజిల్‌వుడ్ ఆరు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కుప్పకూలింది. ఎడెన్ మార్క్‌రమ్ (75) అర్ధశతకంతో పోరాడినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు. ఆస్ట్రేలియా నిర్దేశించిన 421 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐదో రోజు ఆట ప్రారంభానికి దక్షిణాఫ్రికాకు ఇంకా 319 పరుగులు అవసరమయ్యాయి. చేతిలో ఆరు వికెట్లు ఉండటంతో గెలుపుపై ఆశలు పెట్టుకున్న సఫారీలకు ఆసీస్ బౌలర్లు గట్టి షాకిచ్చారు. వియాన్ ముల్డర్ (29)ను హేజిల్‌వుడ్ ఔట్ చేయగా, కైలీ వెర్రియన్ (1)ను మ్యాట్ రెన్‌షా పెవిలియన్‌కు పంపాడు. కీలక వికెట్లు వరుసగా పడటంతో దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెరిగింది. మార్క్‌రమ్ మాత్రం క్రీజులో నిలబడి పరుగులు సాధిస్తూ జట్టును ఆదుకునేందుకు ప్రయత్నించాడు. అతడికి మార్కో యాన్సెన్ (35) కొంతసేపు అండగా నిలిచాడు. అయితే హేజిల్‌వుడ్ ఒకే ఓవర్లో యాన్సెన్, సైమన్ హార్మర్ (0)లను ఔట్ చేయడంతో సఫారీల పతనం వేగంగా సాగింది. అప్పటివరకు 155 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా, ఆ తర్వాత 201 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. మార్క్‌రమ్ అర్ధశతకంతో చివరి వరకు పోరాడినా ఆసీస్ బౌలర్లను నిలువరించలేకపోయాడు. కీలక సమయంలో అతడిని మిచెల్ స్టార్క్ ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా విజయంపై మిగిలిన ఆశలు కూడా ఆవిరయ్యాయి. చివరి వికెట్‌గా అన్రిచ్ నోర్జిని హేజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపడంతో ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్ 206 పరుగుల వద్ద ముగిసింది. హేజిల్‌వుడ్ 49 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టగా, రెన్‌షా రెండు వికెట్లు సాధించాడు.

కింగ్స్‌మీడ్ మైదానంలో ఆస్ట్రేలియాకు ఇది వరుసగా నాలుగో టెస్టు విజయం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబ బవుమాకు స్వదేశంలో ఎదురైన తొలి టెస్టు ఓటమి ఇదే. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు అక్టోబరు 18న జరగనుంది. తొలి టెస్టులో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని దక్షిణాఫ్రికా భావిస్తుండగా, విజయ పరంపరను కొనసాగించాలని ఆస్ట్రేలియా లక్ష్యంగా పెట్టుకుంది.



భువీకి జట్టులో చోటు.. అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు


న్యూఢిల్లీ, అక్టోబరు 13: భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఈ నెల 22 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న ఐదు టీ20ల సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అతడిని ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ భువనేశ్వర్‌పై ప్రశంసలు కురిపించాడు. తిరిగి జాతీయ జట్టులోకి రావాలనే లక్ష్యంతో కాకుండా, తన ఆటపై దృష్టి పెట్టి ముందుకు సాగడం వల్లే అతడికి ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నాడు.భువనేశ్వర్ కుమార్ తిరిగి భారత జట్టులోకి రావాలని ప్రత్యేకంగా ప్రణాళికలు వేసుకుని ఉండకపోవచ్చని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. జాతీయ జట్టులో చోటు కోసం ఆరాటపడకుండా, తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగాడని తెలిపాడు. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున మెరుగ్గా ఆడటంపైనే దృష్టి పెట్టాడని వివరించాడు. భువీకి ఇప్పుడు భారత జట్టులో చోటు దక్కడం అతడి కృషికి లభించిన ప్రతిఫలమని అశ్విన్ పేర్కొన్నాడు. అయితే ఆ ఫలితం కోసం అతడు ప్రత్యేకంగా వెతుక్కుంటూ వెళ్లలేదని, తన పని తాను చేసుకుంటూ పోయాడని చెప్పాడు. చివరకు అతడి ప్రదర్శనే జాతీయ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశాన్ని తెచ్చిపెట్టిందని ప్రశంసించాడు.యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ప్రతిభపైనా అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. అతడు అసాధారణ ప్రతిభావంతుడని, క్రికెట్ అతడి రక్తంలోనే ఉందని వ్యాఖ్యానించాడు. వైభవ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందనడంలో సందేహం లేదని పేర్కొంటూనే, అవకాశాల కోసం ఓపికగా ఎదురుచూడటం కూడా ముఖ్యమని సూచించాడు. ప్రస్తుతం సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా ఆడుతున్న నేపథ్యంలో వైభవ్ తనకు వచ్చే అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఆ సమయాన్ని ఆస్వాదించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ప్రతిభ ఉన్నంత మాత్రాన వెంటనే అవకాశాలు వస్తాయని భావించకూడదని తెలిపాడు. సంజు శాంసన్ కెరీర్‌ను ఉదాహరణగా ప్రస్తావించిన అశ్విన్.. అతడు జాతీయ జట్టులో నిలకడగా అవకాశాలు పొందేందుకు చాలా కాలం ఎదురుచూడాల్సి వచ్చిందని గుర్తుచేశాడు. ఒకప్పుడు పరిమితంగా వచ్చిన అవకాశాలు, ఆ తర్వాత వరుసగా లభించాయని వివరించాడు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన అవకాశాలు ఒకే టీ20 ప్రపంచకప్ సమయంలో లభించాయని పేర్కొన్నాడు. క్రికెట్‌లో ప్రతిభతోపాటు సహనం కూడా అవసరమని అశ్విన్ చెప్పాడు. సరైన సమయం వచ్చినప్పుడు అవకాశాన్ని అందిపుచ్చుకోవడమే కీలకమని యువ ఆటగాళ్లకు సూచించాడు. భువనేశ్వర్ పునరాగమనం, సంజు శాంసన్ ప్రయాణం యువ క్రికెటర్లకు మంచి ఉదాహరణలని ఆయన వ్యాఖ్యల సారాంశం.



టీమిండియాలోకి జౌకిబ్ నబీ..

కారు కొనుగోలుపై చర్చ!

గువాహటి, అక్టోబరు 13 : జమ్మూకశ్మీర్‌కు చెందిన యువ క్రికెటర్ జౌకిబ్ నబీ భారత జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. భారత్, వెస్టిండీస్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో భాగంగా గువాహటిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడాడు. భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చేతుల మీదుగా జాతీయ జట్టు టోపీని అందుకున్నాడు. దీంతో జమ్మూకశ్మీర్ నుంచి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మూడో క్రికెటర్‌గా నిలిచాడు. గతంలో పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ ఈ ఘనత సాధించారు. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన జౌకిబ్ నబీకి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియోలో అతడు ఓ కార్ల ప్రదర్శనశాలలో హ్యుందాయ్ కారులో కూర్చొని కనిపించాడు. దీంతో నబీ కొత్త కారు కొనుగోలు చేశాడంటూ పలువురు అభిమానులు ఊహాగానాలు చేస్తున్నారు. అయితే, అతడు నిజంగానే కారును కొనుగోలు చేశాడా? అనే విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. భారత జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ, తొలి వన్డేలో నబీకి కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై బౌలింగ్ చేసిన అతడు 8.4 ఓవర్లలో 84 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి మ్యాచ్ కావడంతో అతడిపై అంచనాలు నెలకొన్నప్పటికీ, బౌలింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. భారత వన్డే జట్టుకు ఎంపిక కావడంతో నబీ ఇటీవల జరిగిన ఇరానీ కప్ మ్యాచ్‌కు జమ్మూకశ్మీర్ తరఫున అందుబాటులో లేకపోయాడు. ఆ మ్యాచ్‌లో జమ్మూకశ్మీర్ జట్టు రెస్ట్ ఆఫ్ ఇండియా చేతిలో 167 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో జౌకిబ్ నబీ అద్భుతంగా రాణించాడు. ఏకంగా 60 వికెట్లు పడగొట్టి జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతో అతడికి భారత టెస్టు జట్టులోనూ అవకాశం దక్కవచ్చనే అంచనాలు ఏర్పడ్డాయి. ఆగస్టులో శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులోనూ నబీకి చోటు లభించింది. భారత్ ఆ సిరీస్‌ను 1-0తో గెలుచుకున్నప్పటికీ, తుది జట్టులో ఆడే అవకాశం అతడికి రాలేదు. అనంతరం ఇంగ్లాండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సర్రే జట్టు తరఫున కొంతకాలం ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో తొలి మ్యాచ్ ఆడిన నబీ, రాబోయే పోటీల్లో తన బౌలింగ్‌తో ఆకట్టుకోవాల్సి ఉంది. అతడి ప్రదర్శనను భారత సెలెక్టర్లు పరిశీలించే అవకాశం ఉంది. భారత్-ఎ జట్టు న్యూజిలాండ్ పర్యటనతో పాటు రానున్న టెస్టు సిరీస్‌ల కోసం జట్ల ఎంపిక నేపథ్యంలో దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడి ప్రదర్శన కీలకం కానుంది. రంజీ ట్రోఫీలో వికెట్ల వేటతో గుర్తింపు పొందిన నబీ, భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకుంటాడా అనేది ఆసక్తికరంగా మారింది.



తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు..

మృణాల్ ఠాకూర్ కెరీర్‌లో ఊగిసలాట!


హైదరాబాద్, అక్టోబర్ 13 తెలంగాణ వాణి) టాలీవుడ్‌లో 'సీతారామం', 'హాయ్ నాన్న' వంటి బ్లాక్‌బస్టర్ విజయాలతో నటిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ కెరీర్‌లో ప్రస్తుతం మిశ్రమ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చిత్రాల తర్వాత ఆమె దూసుకెళ్తుందని అంతా భావించినప్పటికీ, 'ఫ్యామిలీ స్టార్' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడం ఊహించని పరిణామమైంది. ఇక 'కల్కి 2898 ఏడి' చిత్రంలో ఆమె చేసిన మొక్కుబడి పాత్ర పెద్దగా వర్కౌట్ కాలేదు. ఈ ఏడాది వచ్చిన 'డెకాయిట్' చిత్రం డీసెంట్ హిట్‌గా నిలిచినప్పటికీ, ఆ పాత్రలోని విభిన్నమైన ట్విస్ట్ అభిమానులకు పూర్తిగా కనెక్ట్ కాలేదనే చెప్పాలి. ప్రస్తుతం సౌత్ ఆఫర్ల విషయంలో మృణాల్ కొంత ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అల్లు అర్జున్ రాకా చిత్రంలో ఆమె నటిస్తున్నారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, మీడియా ప్రశ్నించినా ఆమె ఈ విషయాన్ని నేరుగా ధృవీకరించడం లేదు. చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించే వరకు ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడకూడదన్న నిబంధన కారణంగానే ఆమె స్పందించడం లేదని సమాచారం. మరోవైపు బాలీవుడ్‌లో 2026 ఆమెకు అంతగా కలిసి రాలేదనే చెప్పాలి. 'దో దివానే షెహర్ మే', 'హే జవానీతో ఇష్క్ హోనా హై' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా కొట్టాయి. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 'పూజా మేరీ జాన్' చిత్రం నేరుగా ఓటీటీలో విడుదలైనప్పటికీ సోషల్ మీడియాలో పెద్దగా సౌండ్ చేయలేదు. మొత్తంగా ఉన్నంతలో 'డెకాయిట్' ఒక్కటే ఆమెకు కొంత ఊరటనిచ్చింది. ఇక కథ ప్రకారం 'కల్కి 2'లోనూ ఆమె పాత్ర ఉండాల్సి ఉండగా, దర్శకుడు నాగ్ అశ్విన్ ఏలాంటి మార్పులు చేస్తారనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది.



అందంతో కట్టిపడేస్తున్న టాలీవుడ్ బుట్టబొమ్మ..

పూజా హెగ్డే బర్త్‌డే స్పెషల్!

హైదరాబాద్, అక్టోబర్ 13 తెలంగాణ వాణి) టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే తన పుట్టినరోజును ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. టాలీవుడ్ నుంచి కోలీవుడ్, బాలీవుడ్ వరకు తన అందం, అద్భుతమైన నటనతో మిలియన్ల మంది అభిమానుల మనసులను గెలుచుకున్న ఈ భామకు సోషల్ మీడియా వేదికగా సినీ ప్రముఖులు, అభిమానులు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో బ్లూ అండ్ వైట్ డ్రెస్, బేబీ పింక్ గౌనులో రాయల్ లుక్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక పూజా నటించిన 'బుట్టబొమ్మ', 'అరబిక్ కుతు', 'జిగేల్ రాణి' వంటి సాంగ్స్ ఇప్పటికీ సోషల్ మీడియా రీల్స్‌లో ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. గ్లామర్‌తో పాటు అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆమె ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాల విషయానికి వస్తే, దుల్కర్ సల్మాన్‌తో కలిసి రవి నీలకూడితి దర్శకత్వంలో వస్తున్న 'శ్రీ శ్రీ' చిత్రంతో ఆమె టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారు. అలాగే లారెన్స్ హార్రర్ ఫ్రాంచైజీ 'కాంచన 4' వంటి భారీ చిత్రాల్లోనూ నటిస్తూ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నారు.





దర్శకుడి అసభ్య ప్రతిపాదన..

నటి నీతి టేలర్ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్, అక్టోబరు 13 (తెలంగాణ వాణి) సినీ పరిశ్రమలో అవకాశాల పేరుతో కొత్తగా వచ్చే నటీనటులకు ఎదురవుతున్న అనుచిత ప్రతిపాదనలపై బుల్లితెర నటి నీతి టేలర్ సంచలన విషయాలను బయటపెట్టారు. తన సినీ ప్రయాణం ప్రారంభంలో ఎదురైన ఓ చేదు సంఘటనను గుర్తుచేసుకుంటూ.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండో సినిమా అవకాశం కోసం ఓ దర్శకుడు తనకు అసభ్యకరమైన షరతు విధించాడని ఆవేదన వ్యక్తం చేశారు. టెలివిజన్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నీతి టేలర్, దక్షిణాదిలో తొలి సినిమా పూర్తి చేసిన తర్వాత మరో చిత్రంలో అవకాశం కల్పిస్తానంటూ సదరు దర్శకుడు సంప్రదించాడని తెలిపారు. అయితే ఆ సినిమాలో అవకాశం కావాలంటే తనతో శారీరక సంబంధం పెట్టుకోవాలని షరతు పెట్టడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని తన తల్లికి చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకున్నానని, ఆ సమయంలో తల్లి ఇచ్చిన ధైర్యంతో ఆ దర్శకుడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. సినిమాల్లో ఇలాంటి పరిస్థితులు ఎదురవడంతో మనస్తాపానికి గురై, తిరిగి టెలివిజన్ రంగంపైనే దృష్టి సారించినట్లు నీతి టేలర్ వివరించారు.

'బ్రహ్మముడి' రుద్రాణి అసలు లుక్కు చూశారా?

హైదరాబాద్, అక్టోబరు 13 తెలంగాణ వాణి) బుల్లితెరపై నటీనటులు పోషించే పాత్రలు ప్రేక్షకులకు ఎంతో దగ్గరవుతుంటాయి. ముఖ్యంగా ధారావాహికల్లో ప్రతినాయకులుగా కనిపించే నటీనటులు తమ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటారు. అలాంటి వారిలో నటి షర్మిత గౌడ ఒకరు. తెలుగులో ప్రసారమవుతున్న 'బ్రహ్మముడి' ధారావాహికలో రుద్రాణి పాత్రతో ఆమె ప్రేక్షకులకు చేరువయ్యారు. తెరపై గంభీరంగా, ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించే ఈమె.. నిజ జీవితంలో మాత్రం ఆధునిక దుస్తులు, ఆకర్షణీయమైన ఫొటోషూట్లతో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నారు. 'బ్రహ్మముడి' ధారావాహికను క్రమం తప్పకుండా చూసేవారికి షర్మిత గౌడ పేరు సుపరిచితమే. ఇందులో రుద్రాణి పాత్రలో కనిపిస్తూ తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. పాత్రకు తగిన హావభావాలు, సంభాషణలు పలికే తీరు ద్వారా కథలో తన పాత్రకు ప్రత్యేకతను తీసుకొస్తున్నారు. తెరపై ఆమె కనిపించే తీరు, పాత్రలో చూపించే గంభీరత ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ధారావాహికలో సంప్రదాయబద్ధంగా, గంభీరంగా కనిపించే షర్మిత గౌడ.. వ్యక్తిగత ఫొటోల్లో మాత్రం భిన్నమైన శైలిని ప్రదర్శిస్తున్నారు. ఆధునిక దుస్తులు, కొత్త తరహా అలంకరణలు, అందమైన ఫొటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. తెరపై రుద్రాణిగా కనిపించే రూపానికి, సామాజిక మాధ్యమాల్లో పంచుకునే చిత్రాల్లోని రూపానికి మధ్య ఉన్న వ్యత్యాసం నెటిజన్లను ఆకర్షిస్తోంది. దీంతో ఆమె తాజా చిత్రాలు అభిమానుల దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. షర్మిత గౌడ నటనా ప్రయాణం కన్నడ టెలివిజన్ రంగంలో ప్రారంభమైనట్లు సమాచారం. అక్కడ పలు ధారావాహికల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'గీత' ధారావాహికలో కథానాయకుడి తల్లి పాత్రలో కనిపించి కన్నడ ప్రేక్షకులకు చేరువైనట్లు కథనాలు పేర్కొంటున్నాయి. కుటుంబ కథా ధారావాహికల్లో విభిన్న పాత్రలు పోషించిన ఆమె.. తెలుగులో మాత్రం ప్రతికూల ఛాయలున్న రుద్రాణి పాత్రతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇక షర్మిత వ్యక్తిగత జీవితం, కుటుంబ వివరాల గురించి తెలుసుకోవడానికి కూడా అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఆమె వయసు, పుట్టిన తేదీ వంటి వివరాలపై స్పష్టమైన ధ్రువీకరణ లేని సమాచారాన్ని నిజమని భావించకూడదు. ఏదేమైనా, తెరపై పాత్రకు తగ్గట్టుగా నటిస్తూ, బయట తనదైన శైలితో అభిమానులను ఆకట్టుకుంటున్న షర్మిత గౌడ బుల్లితెర ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com